This Model Question Paper contains 8 pages. **19T & 20T**

# GENERAL SCIENCE, Paper-I & II

**(Telugu Version)**

**Time : 3 Hours, 15 Minutes** **Maximum Marks : 100**

**సూచనలు :**

1. ఈ ప్రశ్నాపత్రంలో **Part-A** మరియు **Part-B** కలదు.
2. **Part-A** నందు భౌతికరసాయనశాస్త్రం ప్రశ్నలు మరియు **Part-B** నందు జీవశాస్త్రం ప్రశ్నలు కలవు.
3. **Part-A** మరియు **Part-B** నందు ప్రతి Part నందు **4** సెక్షన్‌లు కలవు.
4. ఈ ప్రశ్నపత్రం నందు **33** ప్రశ్నలు కలవు.
5. **Part-A** మరియు **Part-B** యొక్క Section-IV నందు ప్రశ్నలకు అంతర్గత ఎంపిక కలదు.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా మరియు గుండ్రంగా వ్రాయాలి.
7. **15** నిమిషాలు ప్రశ్నపత్రం చదవడానికి కేటాయించడమైనది.

---

## PART - A (భౌతికరసాయనశాస్త్రం)

### విభాగము - I

**6 × 1 = 6**

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **1** మార్కు.

---

**1.** $40^0$C ను కెల్విన్ మానంలోకి మార్చండి.

**2.** **క్రింది పట్టికను పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానమును వ్రాయండి.**

| పదార్థము | వక్రీభవన గుణకము |
|---|---|
| నీరు | 1.33 |
| మంచు | 1.31 |

A) ఏది సాంద్రతర యానకం

B) ఏ యానకంలో కాంతి వేగం ఎక్కువ

**3.** 'S' ఆర్బిటాల్ ఆకృతిని గీయండి.

**4.** 3 $\Omega$, 3 $\Omega$ నిరోధాలను శ్రేణి సంధానం చేసినపుడు ఫలిత నిరోధాన్ని గణించండి.

**5.** ప్రకృతిలో ఆక్సైడ్ రూపంలో లభించే ఏవేని రెండు లోహాలను పేర్కొనండి.

**6.** **వాక్యం 1 :** ఆల్కేనులు ప్రతిక్షేపణ చర్యలలో మాత్రమే పాల్గొంటాయి.

**వాక్యం 2 :** ఆల్కేనులు సంకలన చర్యలలో మాత్రమే పాల్గొంటాయి.

సరియైన సమాధానాన్ని ఎంచుకొని సమాధాన పత్రంలో దానిని వ్రాయండి.

A) వాక్యం 1 మాత్రమే సత్యం B) వాక్యం 2 మాత్రమే సత్యం

C) వాక్యాలు 1, 2 సత్యములు D) వాక్యాలు 1,2 అసత్యములు

## విభాగము - II **4 × 2 = 8**

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

---

**7.** ఆకాశం నీలంగా ఎందుకు ఉంటుందో ఊహించి వ్రాయండి.

**8.** నవీన ఆవర్తన పట్టికను గురించి ఏవేని రెండు ప్రశ్నలు అడగండి.

**9.**

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| H | He | Li | Be | B | C | N | O | F | Ne | Na |

పైన ఉన్న మూలకాలలో ఏ రెండు మూలకాల వేలన్సీ (సంయోజకత) శూన్యము ?

**10.** $BeCl_2$ మరియు $BF_3$ ల బంధకోణాలు వ్రాయండి.

## విభాగము – III

**3 × 4 = 12**

**సూచనలు :**


1. అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.

2. ప్రతి ప్రశ్నకు **4** మార్కులు.

---

**11.** కుంభాకార కటకం ముందు $2F_2$ వద్ద వస్తువు నుంచినపుడు ఏర్పడే ప్రతిబింబ రేఖా చిత్రాన్ని గీయండి.

**12.**




X నుండి M కు విలువలు ఆరోహణ క్రమంలో ఉన్నాయి. A యొక్క విలువ 7.

1. ఏ అక్షరాలు బలమైన ఆమ్లాన్ని సూచిస్తుంది ?

2. K, L లలో ఏది బలమైన క్షారం ?

3. ఏ అక్షరాలు బలహీనమైన క్షారాన్ని సూచిస్తుంది ?

4. ఏ అక్షరం 'తటస్థం'ను సూచిస్తుంది ?

**13.** కార్బన్ మరియు దాని రూపాంతరాల ఉపయోగాలు ఏవేని నాల్గింటిని వ్రాయండి.

## విభాగము – IV

**3 × 8 = 24**

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **8** మార్కులు.
3. ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు.

---

**14.** బాష్పీభవనం, సాంద్రీకరణల మధ్య పోలికలను, తేడాలను వ్రాయండి.

**(లేదా)**

మోటారు పనిచేసే విధానాన్ని వివరించండి ?

**15.** $N_2$ అణువు ఎలా ఏర్పడుతుందో వ్రాయండి. వివరించండి.

**(లేదా)**

లోహాలు మరియు ధాతువులకు క్రింది పేర్కొన్న వాటితో ఉదాహరణలివ్వండి.

1) సల్ఫేట్ 2) కార్బోనేట్ 3) సల్ఫైడ్ 4) హేలైడ్

**16.** స్నెల్ నియమాన్ని ఋజువు పరిచే విధానాన్ని వివరించండి.

**(లేదా)**

ఆమ్లంతో లోహం చర్యను ప్రయోగపూర్వకంగా వివరించండి.

# PART - B (జీవశాస్త్రం)

## విభాగము - I $6 \times 1 = 6$

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **1** మార్కు.

---

**17.** క్రింది సమీకరణము దేనిని తెలియజేస్తుంది ?

$C_6H_{12}O_6 + 6O_2 \rightarrow 6CO_2 +$ శక్తి

**18.** కర్ణికా – జఠరికాంతర విభాజకాల వద్ద గల కవాటాలేవి ?

**19.** సహజ వనరులు అతి త్వరగా అంతరించిపోతున్నాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్ పరిణామాలను ఊహించండి.

**20.** **ఈ క్రింది ఇవ్వబడిన కొల్లేరు సరస్సు గూర్చిన సమాచారమును చదివి, ప్రశ్నలకు జవాబులివ్వండి.**

| క్ర. సం. | సరస్సు క్షీణతకు కారణాలు | *1967* నాటికి వైశాల్యం (చ.కి.మీ.) | *2004* నాటికి వైశాల్యం (చ.కి.మీ.) |
|---|---|---|---|
| 1. | అరుదైన కలుపుతో నిండిన భాగము | 0 | 47.45 |
| 2. | రొయ్యల చెరువులు | 0 | 99.74 |
| 3. | వరిపండే పొలాలు | 8.40 | 16.62 |
| 4. | ఆక్రమణలు | 0.31 | 1.37 |

ఎ) సరస్సు వైశాల్యము తగ్గిపోవుటకు గల కారణాలేవి ?

బి) మానవ సంబంధమైన ఏ చర్యవల్ల సరస్సు వైశాల్యము గణనీయముగా తగ్గిపోయినది ?

**21.** జీర్ణాశయములో ఆకలి సంకేతాలకు కారణమయ్యే హార్మోన్ల పాత్రను నీవెట్లు ప్రశంసిస్తావు ?

**22.** పునఃచక్రీయము (recycling) ను సూచించు లోగో పటమును గీయుము.

## విభాగము - II $4 \times 2 = 8$

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

---

**23.** కిరణజన్య సంయోగక్రియలో క్లోరోప్లాస్ట్‌నందు జరుగు ముఖ్య సంఘటనలేవి ?

**24.** వ్యవసాయములో రసాయన ఎరువుల వాడకం వల్ల కలుగు దుష్ఫలితాల గూర్చి మరింత సమాచారమును సేకరించుటకు వ్యవసాయ శాస్త్రవేత్తను ఎటువంటి ప్రశ్నలడుగుతావు ?

**25.** **మానవ పరిణామ కాలమును సూచించు దిగువ పట్టికను గమనించి, క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయుము.**

| క్ర.సం. | మానవ జాతి | జీవించిన / కనిపించిన కాలం |
|---|---|---|
| 1. | హోమో హేబిలస్ | 1.6 – 2.5 మిలియన్ సం॥ల క్రితం |
| 2. | హోమో ఎరక్టస్ | 1 – 1.8 మిలియన్ సం॥ల క్రితం |
| 3. | హోమో నియాండర్‌తలెన్సిస్ | 1,00,000 – 40,000 మిలియన్ సం॥ల క్రితం |
| 4. | హోమో సెపియన్స్ | 15,000 – 10,000 మిలియన్ సం॥ల క్రితం |

1) ప్రస్తుతమున్న మానవజాతికి ముందు జీవించిన మానవజాతి ఏది ?

2) 1 – 1.8 మిలియన్ సం॥ల క్రితం జీవించిన మానవ జాతి ఏది ?

**26.** కార్బన్‌డైఆక్సైడ్ గాఢతను నిరంతరం పెంచుతూ పోతుంటే, కిరణజన్య సంయోగక్రియా రేటు ఏమవుతుంది ?

## విభాగము - III

**5 × 4 = 20**

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **4** మార్కులు.

---

**27.** సిరలకు, ధమనులకు గల భేదాలేవి ?

**28.** **క్రింది సమాచారమును చదవండి.**

| క్ర. సం. | శ్వాసక్రియ రకము | శ్వాసావయవాలు | శ్వాసక్రియ జరుపు జీవులె |
|---|---|---|---|
| 1. | చర్మీయ శ్వాసక్రియ | చర్మము | గుండ్రని పురుగులు, వానపాము, కప్ప |
| 2. | వాయునాళ శ్వాసక్రియ | వాయునాళాలు | బొద్దింక, మిడత |
| 3. | మొప్పల ద్వారా శ్వాసక్రియ | మొప్పలు | చేప |
| 4. | పుప్పుస శ్వాసక్రియ | ఊపిరితిత్తులు | సరీసృపాలు, పక్షులు, క్షీరదాలు |

**క్రింది ప్రశ్నలకిప్పుడు సమాధానములు రాయండి.**

1. కాకిలో ఎటువంటి శ్వాసక్రియ జరుగుతుంది ?
2. మొప్పల ద్వారా శ్వాసక్రియ జరుపు జీవులలో శ్వాసాంగాలేవి ?
3. వాయునాళ శ్వాసక్రియ జరుపు జీవులేవి ?
4. వానపాములోని శ్వాసాంగం ఏది ?

**29.** మానవునిలో లింగ నిర్ణయ ప్రక్రియను వివరింపుము.

**30.** మూత్రపిండము అంతర్నిర్మాణము పటము గీచి భాగాలను గుర్తించుము.

**31.** మొక్కలలో పెరుగుదలను సాధించుటకు ఫైటోహార్మోన్లు ఒకదానికొకటి సహకరించుకుంటాయి / వ్యతిరేకిస్తాయి. ఈ జ్ఞానము నీవు నిత్యజీవితంలో ఎలా ఉపయోగించుకుంటావు ?

## విభాగము – IV

$2 \times 8 = 16$

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **8** మార్కులు.
3. ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు.

---

**32.** (ఎ) మొక్కలలో గల వివిధ రకాల అలైంగికోత్పత్తి పద్ధతులు ఏవి ? ఉదాహరణలతో వాటిని వివరించండి.

**(లేదా)**

(బి) క్రింది వాని మధ్య గల భేదాలను తెల్పుము.

(i) బోలస్ (ఆహారపు ముద్ద) మరియు కైమ్

(ii) చిన్న ప్రేగు మరియు పెద్ద ప్రేగు

**33.** (ఎ) ఆకులలో పిండి పదార్థపు ఉనికిని నిర్ణయించు ప్రయోగవిధానమును వ్రాయుము.

**(లేదా)**

(బి) శ్వాసక్రియలో ఉష్ణం విడుదలగునని నిరూపించుటకు ఎటువంటి ప్రయోగమును నీవు సూచిస్తావు?